జిల్లా ప్రగతి

# మన ప్రగతి

RNI-TEL/2014/56375

ప్రతి అక్షరం ప్రగతి కోసం

...తెలుగు దినపత్రిక

MANAPRAGATHI NEWS CHANNEL

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 11 సంచిక - 144 పేజీలు - 10 వెల - 05/- సంపాదకులు : మేదరబోయిన శ్రీనివాస్ ఆదివారం 22 డిసెంబర్ 2024



విలేఖరులు కావలెను

మన ప్రగతి తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ విలేకరులు, మండల విలేకరులు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం

సంప్రదించండి :

మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్)

సెల్: 83414 23389, 6281163825

మన ప్రగతి


## బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి

- బాల్యాన్ని గుర్తు చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం
- వరంగల్ ఎంపీ కడియం కావ్య



మనప్రగతి న్యూస్ / జఫర్‌గఢ్ : బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి అని అలాంటి బాల్యాన్ని గుర్తు చేసుకునే అవకాశం రావడం నా అదృష్టమని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. శనివారం జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం కునూరు గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక .....

03






# సర్వమత సమానత్వమే ప్రజా ప్రభుత్వ విధానం

**- సీఎం రేవంత్ రెడ్డి**

మనప్రగతి న్యూస్ / స్టేట్ బ్యూరో చీఫ్ : తెలంగాణలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. సర్వమత సమానత్వంలో ఎవరైనా ఇతర మతాలను కించపరిచే చర్యలకు పాల్పడితే ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేక్ కట్ చేసి, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా, విద్యార్థినీ విద్యార్థులను ఒక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. క్రిస్మస్ పండుగ జరుపుకునే డిసెంబర్ నెలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తెలంగాణ ప్రకటన వెలువడిన నెల అని గుర్తుచేశారు. ఈ పండుగను ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రమంతా నిర్వహిస్తోందని గుర్తుచేశారు. దళిత క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, హైదరాబాద్ రెసిడెంట్ %డ% ప్రిసైడింగ్ బిషప్ ఎం.ఏ. డానియల్, ఎవాంజలిస్ట్ డాక్టర్ ఎన్ జయపాల్, కల్వరి టెంపుల్ పాస్టర్ డాక్టర్ సతీష్, బిషప్ రూబెన్ మార్క్ తో పాటు క్రిస్టియన్ పెద్దలు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిబంధనలు యథాతథం..!!




మనప్రగతి న్యూస్ / స్టేట్ బ్యూరో చీఫ్ : ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందుకు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ..చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం...

07

## రేవతి కుటుంబానికి 25 లక్షల ఆర్థికసాయం

**- మంత్రి కోమటిరెడ్డి**



మనప్రగతి న్యూస్ / జఫర్‌గఢ్ : పుష్ప-2 ప్రీమియర్స్ సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మనసుతో స్పందించారు. సంధ్య థియేటర్ ఘటనలో చనిపోయిన రేవతి కుటుంబానికి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ తరఫున రూ.25 లక్షల ఆర్థికసాయం అందిస్తున్నా అని నేడు అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. పరిహారం ఇస్తామని చెప్పిన అల్లు అర్జున్ మాట నిలబెట్టుకోలేకపోయాడని విమర్శించారు. ఇక, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ పూర్తిగా కోలుకునేంత వరకు అన్ని వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి బాలుడి ఆరోగ్య వ్యవహారాలను పర్యవేక్షిస్తారని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు.

## అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

**- హరీశ్ రావు సవాల్**

మనప్రగతి న్యూస్ / స్టేట్ బ్యూరో చీఫ్ : బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో రూ.6.40 లక్షల కోట్ల అప్పులు చేశారని ఇవాళ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. అప్పులు చేసి కూడా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మేం అప్పులు చేయాల్సి వస్తోందని బీఆర్ఎస్ పై ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు. "కాంగ్రెస్ మంత్రులు ఒక్కరూ సరైన మాట మాట్లాడరు... జూపల్లి రూ.8 లక్షల కోట్లు అంటాడు, ముఖ్యమంత్రేమో రూ.6 లక్షల కోట్లు అంటాడు... ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రేమో ఒకరోజు రూ.7.11 లక్షల కోట్లు అంటారు, మరుసటిరోజు అసెంబ్లీకి వచ్చి రూ.6.70 లక్షల కోట్లు అంటారు... అసలు కథ ఏంటంటే... ఆ అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే. ఇదే మాట నిన్న నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. అప్పు ఉన్నది రూ.4.17 లక్షల కోట్లే... ఇది తప్పు అయితే, ఎలా తప్పో చెప్పండి అని నిలదీస్తే... డిప్యూటీ సీఎం నోరు విప్పకుండా తలదించుకుని సభ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా అప్పు మీద చర్చించడానికి నేను రెడీ" అంటూ కాంగ్రెస్ సర్కారుకు సవాల్ విసిరారు.



## ప్రభుత్వ పాఠశాలలో భారత న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా హాజరైన పరకాల మున్సిఫ్ కోర్ట్ జడ్జి శాలిని లింగం**



మన ప్రగతి న్యూస్/ నడికూడ : నడికూడ మండలం చర్లపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం భారత న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మున్సిఫ్ కోర్ట్ జడ్జ్ శాలిని లింగం మరియు న్యాయవాదులు హాజరయ్యారు. గత విద్యా సం"రంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన శీలం రామ్ చరణ్ కు ఎమ్ ఎస్ ఆర్ ఫౌండేషన్ కట్ల విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పురస్కారం అందజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి శాలిని లింగం మాట్లాడుతూ.. పిల్లలు చక్కని క్రమశిక్షణతో పాటు, క్రమపద్ధతి లో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మరియు చెడు అలవాట్లకు ఇతర వ్యసనాలకు లోను కావద్దని సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ వాడకానికి దూరంగా ఉంటే మంచిదని అన్నారు. మందాడి నరసింహారెడ్డి ట్రస్ట్ తరపున గత సంవత్సరం 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి రామ్ చరణ్ కి మందాడి నర సింహా రెడ్డి ఫౌండేషన్ తరపున 5.9 హైకోర్టు న్యాయవాది గట్ల విజయపాల్ రెడ్డి అందించారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**- మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి**

మనప్రగతి న్యూస్ / ఖమ్మం జిల్లా స్టాపర్ : రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని,అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.మండలంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి,ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ , ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, కల్లూరు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నీరజ ప్రభాకర్ చౌదరి, డి. ఆనంద్, సిడిసి చైర్మన్ కె. నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యం బాబు, భాగం ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆలకుంట , నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు , లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు బైర్ల కాంతారావు, మట్టా రామకృష్ణ గౌడ్ , మూకర విజయరావు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .



## కేటీఆర్, హరీశ్ రావులకు రేవంత్ రెడ్డి సవాల్

మనప్రగతి న్యూస్ / స్టేట్ బ్యూరో చీఫ్ : నల్గొండ జిల్లాకు మూసీ మురుగు నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే... బీఆర్ఎస్ పార్టీ కాళ్లలో కట్టెలు పెడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన వద్దంటారు, ఫ్యూచర్ సిటీ వద్దంటారు, రుణమాఫీ వద్దంటారు, ఇండస్ట్రీ పెడతామంటే వద్దంటారు... ఇంకేం చేయాలని ప్రశ్నించారు. తనకు గుంటూరులో చదువుకున్న తెలివితేటలు లేవని... సామాన్యుడి తెలివితేటలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ లో కూడా కొందరు మంచి వాళ్లు ఉన్నారని రేవంత్ అన్నారు. వాళ్లంతా విధిలేని పరిస్థితిలో అక్కడ ఉన్నారని చెప్పారు. వాళ్లంతా తనకు కావాల్సిన వాళ్లేనని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను సవాల్ చేస్తున్నానని... మూసీకి వెళ్దాం రావాలంటూ ఛాలెంజ్ చేశారు. గన్ మన్లు లేకుండా మూసీకి వెళ్దామని సవాల్ విసిరారు. 21 ఏళ్ల అనుభవం ఉందని హరీశ్ రావు చెప్పుకుంటున్నారని... ఆ అనుభవంతో స్పీకర్ మీద దాడి చేస్తారా? అని ప్రశ్నించారు.



మన ప్రగతి
RNI-TEL/2014/56375
ఆదివారం 22 డిసెంబర్ 2024

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన అల్లం నాగేశ్వర్ రావు



మనప్రగతి న్యూస్ / కేసముద్రం : కేసముద్రం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి సలహాదారులువేం నరేందర్ రెడ్డి కి,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.. అసెంబ్లీ సమావేశంలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా కేసముద్రం గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం పట్ల అల్లం నాగేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి అత్యధిక నిధులతో కేసముద్రం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తారు అని అన్నారు.

# జిల్లా కేంద్రంలో ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి



మనప్రగతి న్యూస్ / కేసముద్రం : జిల్లా కేంద్రం మరియు గిరిజన పార్లమెంట్ కేంద్రం అయినా మహబూబాబాద్ జిల్లాలో ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటుకు అన్ని రకాల వనరులు అందుబాటులో లో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఒప్పించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటు చేయిస్తే ఇక్కడ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయని టిఆర్ఎస్ యూత్ నాయకులు సుమన్ కోరారు..5 వెల మందికి ప్రత్యక్షంగా మరో ఐదు వెల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుంది అని అన్నారు.. మహబూబాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు మరియు రైల్వేలో వివిధ స్థాయిలలో పని చేస్తున్నా రైల్వే అధికారులు చోరువా చూపి ఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలనీ కోరారు.. సికింద్రాబాద్ జోన్ లోఎలక్ట్రికల్ లోకో మోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్ షాపు లేక పోవడం వల్ల తమిళనాడు పెరంబర్, ఒరిస్సా బుస్వాల్ వర్క్ షాపు వెళ్లడం వల్ల అధిక భారం, సమయం వృధా అవుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేస్తే జిల్లా ప్రజలకు లాభదాయక%శీ% అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు..

# గూడూరు అభివృద్ధే నా లక్ష్యం

## - మానుకోట జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



మనప్రగతి న్యూస్ / మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి) : గూడూరు మండల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని మానుకోట జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అన్నారు.శనివారం గూడూరు మండల కేంద్రంలో వాంకుడోత్ కొమ్మాలు నాయక్ విలేకరులతో మాట్లాడుతూ నేను గత 15 సంవత్సరాలుగా రాజకీయంలో పని చేస్తున్నానని, రెండు ధాపాలుగా వార్డుమెంబర్ గా పని చేశానని,ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నానని,మండల ప్రజలకు చేదోడు-వాదోడుగా ఉంటూ వారి సమస్యలల్లో పాలు పంచుకుంటూ,పార్టీలకు అతీతంగా గూడూరు గ్రామ పంచాయతీలోని బస్టాండ్,సైడ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు,సెంటర్ లైటింగ్,వంటి పనులను ముందుండి నా వంతుగా అభివృద్ధి చేశానని,గూడూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రజలందరూ, మహిళలు కోతుల బెధడతో భయ బ్రాంతులకు గురవుతున్నారని తెలుపగా విషయం తెలుసుకున్న కొమ్మాలు నాయక్ స్థానిక ప్రజలతో మాట్లాడి కోతుల బెదడా లేకుండా వాటి భారీ నుండి రక్షించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చి చెన్నై నుండి తన స్వంత ఖర్చులతో 20మందిని కోతులను పట్టే వారిని పిలిపించి గత 32రోజులుగా ప్రధాన కూడళ్ళలో కోతుల బోనులు పెట్టి వాటిని పట్టిస్తున్నానని, ఒక్క కోతిని పట్టడానికి చిన్న, పెద్ద, అనే తేడా లేకుండా 300రూ,,లు తీసుకుంటున్నారని,పట్టణ కేంద్రంలోని గూడూరు, చెంద్రుగూడెం,చిట్యాలగడ్డ, పలు ప్రాంతాలలో కోతుల బెధడా తగ్గిందని పట్టణ వాసులు అంటున్నారని,ఇప్పటి వరకు 1864కోతులను పట్టడం జరిగిందని,వాటిని దూర ప్రాంతాలకు భద్రాచలం, మేడారం,ఏటూరునాగారం, ఇల్లందు,20కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతాలలో వదిలి పెట్టి రావటం జరిగిందని,ఇప్పటి వరకు 9సార్లు లోడ్ చేసి కోతులకు పంపించామని,పట్టేవారికి,వాటికీ దాన,వారు తినేవాటికి మొత్తం సుమారుగా ఖర్చు 6లక్షల నుండి 8లక్షల వరకు ఖర్చు అయ్యిందని,కోతులను నివారించేందుకు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, కోతులను పట్టడానికి ఎప్పటికి ఇద్దరు వ్యక్తులు ఉంటారని అన్నారు.అదేవిదంగా నేషనల్ హైవే రోడ్డు పనులు ఆగిన కూడా నా స్వంత ఖర్చులతో 1లక్ష 50వేల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పెట్టించానని, దానితో పాటు హైవే రోడ్డుపై మట్టి ఉండటంతో వాహన దారులు ఇబ్బందులు పడుతూ,కింద పడుతున్నారని,తెలుసుకొని సిబ్బందితో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టిని శుభ్రం చేయించానని,ఎంతో మంది అధికారులు ఉన్న,గతంలో ప్రజా ప్రతినిధులు ఉన్న కూడా దానిని పట్టించుకున్న వారే లేరని అన్నారు.అదేవిదంగా గూడూరు పట్టణ కేంద్రంలో పార్టీలకు అతీతంగా నా వంతు ఆర్థిక సహకారాలు అందింస్తున్నానని, అంతేకాకుండా నిరంతరం గూడూరు ప్రజలకు ఎల్లవేళలా ప్రజా సేవకు మీ ముందు ఉంటానని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,చంటి స్వామి,రాసమల్ల యాకయ్య,చీర కుమార్, శ్రీనివాస్, పేరాల సురేందర్, ఎలమందల శ్రీనివాస్,ఎండి హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# మన్మర్రి పాఠశాలలో తెలంగాణ ఆహార మహోత్సవం





మన ప్రగతి న్యూస్ /చేవెళ్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం శనివారం రోజు షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల మన్మరిలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటిదగ్గర తయారు చేసుకొని తెచ్చిన వివిధ రకాల పిండి పదార్థాల, మాంసకృతుల, పీచు పదార్థాల, విటమిన్ల పోషక విలువలు గల ఆహార పదార్థాలు, కూరగాయలు ఆకుకూరలు, పండ్లు, పాలు, పెరుగు తదితర తినుబండారాలను పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మరియు ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... విద్యార్థుల శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు అందించాలని అందులో ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరలు,పిండి పదార్థాలు,మాంసకృతులు గల ఆహారాన్ని అందించాలని తెలపడం జరిగింది.పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగాలంటే ప్రతి రోజు ఉడికించిన కోడిగుడ్లు,పాలు,పెరుగు, మాంసకుతులకు సంబంధించిన ఆహార పదార్థాలను పెట్టాలని,వీదుల్లో దొరికే లేస్,కుర్కురే,మాగీ, నూడుల్స్,మంచూరియా, ఫిజ్జా,బర్గర్ తదితర జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని తెలిపి,పిల్లలు ఆహారాన్ని తీసుకునే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో గాని,డెటాల్ తో గాని కడుకోవాలని వివరించి, విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కి గురి కాకుండా వంట చేసేటప్పుడు ఇంటిదగ్గర గాని, పాఠశాలల్లో గాని వంట పాత్రలు శుభ్రంగా కడగాలని,అదేవిధంగా కూరగాయలు మంచినీటితో శుభ్రం చేయాలని,వండిన ఆహారంపై సరిపడా మూతలు పెట్టాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు శంకర్,రవి మల్లేష్,యాదయ్య,నరసింహులు, మమత,వెంకటేశ్వరి, యాదమ్మ,నాజియా, నూరిన్ పాల్గొన్నారు.

# కంపగూడెం ప్రాథమిక పాఠశాలలో (పిటిఎం) పెరెంట్స్ టీచర్స్ మీటింగ్



మనప్రగతి న్యూస్ / ములకలపల్లి : ములకలపల్లి మండలంలో కంపగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆహారోత్సవం పేరుతో పౌష్టికాహారం పై దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో (పిటిఎం) పెరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించిన ప్రధానోపాధ్యాయురాలు ఎల్ సుజాత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ప్రత్యేక వంటకాలు తయారు చేసుకుని ఆ వంటకాల్లో ఉండే పోషకాలు మరియు తయారు చేసే విధానాన్ని వివరించారు. పౌష్టికాహారం మరియు పండ్లు, కూరగాయలు పిల్లలకు ఆహారంతో పాటు అందిస్తామని తెలిపారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను దేశం మర్చిపోదు

## - కాపా సుధాకర్



మనప్రగతి న్యూస్ / తల్లాడ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ పేర్కొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు సహించదని,వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం,ప్రజాసౌమ్య పరిరక్షణకై ఎంతదాకైనా పోరాడతామని అన్నారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు





మన ప్రగతి న్యూస్/ నడికూడ : నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా ఫుడ్ ఫెస్టివల్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి హాజరై, ప్రతిరోజు పిల్లలకు పౌష్టికరమైన ఆహారాన్ని చిన్నప్పటి నుంచి పిల్లలకు అందించినట్లయితే పిల్లలు ఆరోగ్య వంతంగా ఎదుగుతారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నప్పటి నుంచే అన్ని రకాల కూరగాయలను ఆకు కూరలను,పప్పులను తినే విధంగా రుచికరమైనటువంటి భోజనాన్ని అందించాలని,అప్పుడే వారి మానసిక ఎదుగుదల బాగుంటుందని, ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లులు తెచ్చినటువంటి వివిధ రకాల వంటకాలను పరిశీలించి బాగుందని కితాబిచ్చారు.ఫుడ్ ఫెస్టివల్ లో బిర్యాని, చికెన్,వెజిటేబుల్ బిర్యాని,పులిహెూర, దద్దోజనం, బెల్లన్నం, కరివేపాకు రైస్, గోంగుర పచ్చడి వివిధ రకాల కూర గాయలతో తయారు చేసిన కూరలు, రాగిసంకటి,సర్వపిండి,పేలాల ముద్దలు, తల్లులు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజు కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, తల్లిదండ్రులు పున్నం చందర్, మహేందర్, శివకుమార్, హరిత, నాగరాణి, స్వప్న, కవిత, సుచిత, కోమల, రమ ప్రవళిక, స్రవంతి, శివాని, అంజలి, పాల్గొన్నారు.

# అద్దంకి వెంకులు జ్ఞాపకార్థంగా వాటర్ ట్యాంక్



మనప్రగతి న్యూస్ / తల్లాడ : మల్లవరం గ్రామంలో కొద్దిరోజుల క్రితం అద్దంకి వెంకులు మరణించడం జరిగినది. ఆయన జ్ఞాపకార్థంగా సొంత గ్రామంలో పదిమందికి ఉపయోగపడే విధంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుమారులు నరసింహారావు మాట్లాడుతూ. మా నాన్న బ్రతికున్నంత కాలం అందరూ బాగుండాలి అందరూ మంచిగా ఉండాలని కోరుకునే వ్యక్తి అందుకోసం పదిమందికి ఉపయోగపడే విధంగా మాకు ఉన్నదాంట్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది ఇది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మా ఉద్దేశం. అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్టర్ సాల్మన్, మేడి కృపా పాల్, గ్రామ పెద్దలు, బంధు వర్గం పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బూత్ కమిటీలు ముఖ్యం..!



మన ప్రగతి న్యూస్/ రేగొండ : పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కమిటీలు ముఖ్యమని, పార్టీ బలోపేతం ద్వారానే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం ఖాయమని, బిజెపి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రేగొండ మండల పార్టీ అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు సంబంధించిన బూత్ స్థాయి కమిటీలను నియమించగా ముఖ్య అతిథులుగా నిశిధర్ రెడ్డి, పాపయ్యలు పాల్గొన్నారు .ఈ సందర్భంగా రేగొండ 223 బూత్ అధ్యక్ష, కార్యదర్శులుగా చల్లవిక్రమ్ ముష్కె నరేందర్ ,225 గడిపల్లి బూత్ వాకిటి ముత్యం పొద్దుటూరి వెంకటరెడ్డి ,226 పెద్దంపల్లి బూత్ అంబటి రాజకుమార్, 227 రావులపల్లి బూత్ పొన్నం రఘు, మేకల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్ రెడ్డి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెండేల రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ ,ఎర్రబాటి శివకృష్ణ ,రాకేష్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

## - చింతనూరి కృష్ణమూర్తి







మనప్రగతి న్యూస్ / మహబూబాబాద్ జిల్లా(ప్రతినిధి) : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతి పేట ఎంపియుపిఎస్ భూపతిపేట పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చింతనూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.శనివారం భూపతిపేట పాఠశాల ఆవరణలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు ఆసక్తితో గణిత సంబంధిత బోధన అభ్యాసన కృత్యాలను తయారుచేసి, ప్రదర్శించడం జరిగినది.ఈ ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చింతనూరి కృష్ణమూర్తి నీరజ,మమత,వసంత, రమేష్,కీర్తి,మల్లారెడ్డి ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను ప్రధాన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సహజ పౌష్టికాహారం తోనే పిల్లల్లో సర్వతోముఖాభివృద్ధి



మన ప్రగతి న్యూస్/కేసముద్రం : తాళ్లపూస పల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కోట కనకయ్య కేసముద్రం మండలంలోని అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ ఆధ్వర్యంలో పిటీఎంలో తెలంగాణ ఆహార ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కోట కనకయ్య మాట్లాడుతూ సారం లేని అనేక వ్యాధులకు గురి చేసే జంక్ ఆహారాన్ని తీసుకోకుండా సహజమైన పౌష్టికాహారం తీసుకోవడం వలననే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని అన్నారు..ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రకాల ఆహార పదార్థాలను ఇంటి వద్ద నుండి తయారు చేసుకొని వచ్చిన సహజమైన ఆహార పదార్థాలను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంతో పాఠశాలలో పండుగ వాతావరణం ఏర్పడి పిల్లలు ఉత్సాహంగా సంతోషంగా వివిధ రకాల ఆహార పదార్థాలను భుజించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ కె.నీలమ్మ, బెరువాడ హెడ్మాస్టర్ జనార్దన్ రెడ్డి,అన్నారం పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.సోని, జి భద్రయ్య, వి. సత్యనారాయణ,వి.దీపిక,ఆర్ రత్నకుమారి,అంగన్వాడీ టీచర్స్ మరియు విద్యార్థు లా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారతి విద్యాలయంలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



మనప్రగతి న్యూస్ / రాజన్నసిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల పట్టణంలో భారతి విద్యా నిలయం పాఠశాలలో శనివారం నాడు గణిత శాస్త్రం దినోత్సవం వేడుకలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల మెడల్స్ ను ఎంతో సృజనాత్మకంగా తయారు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను తోటి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల గణితశాస్త్రం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బి కిషోర్ రెడ్డి ,బాలకృష్ణ అందరు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నేటి జీవితంలో గణితం యొక్క ముఖ్యంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి



మొదటిపేజీ తరువాయి.. పాఠశాల 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కలిసి నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ కునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ముందుగా ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏ పాఠశాల నిలబడాలన్నా విద్యార్థులే పునాది అని తెలిపారు. మనకు చదువు, సంస్కారం, జ్ఞానాన్ని నేర్పిన పాఠశాలకు తిరిగి మనం ఎదో ఒకటి ఇవ్వాలని అన్నారు. అందుకు డబ్బులే ఇవ్వాల్సిన అవసరం లేదని, ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నెల ఒక రోజు పాఠశాలకు వచ్చి మీ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవాలని తెలిపారు. అప్పుడే మీరు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. ఇంత గొప్పగా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించిన కమిటీ సభ్యులకు, పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ జూలకుంట్ల లావణ్య సిరీస్ రెడ్డి, కమిటీ సభ్యులు పల్లె జైపాల్ రెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ డెల్ స్కూల్ వరుస బస్సు ప్రమాదాలపై చేవెళ్ల ఆర్డిఓ కి, ఎంఈఓ కి ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ

మన ప్రగతి న్యూస్ /చేవెళ్ల : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ కు చెందిన బస్సు నిన్న చనువల్లి గ్రామంలో ప్రమాదానికి గురైంది సిల్వర్ డెల్ స్కూల్ వరుస బస్సు ప్రమాదాలపై చేవెళ్ల ఆర్డిఓ మేడం చంద్రకళ కి, చేవెళ్ల ఎంఈఓ కి ఫిర్యాదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యంగా పాఠశాలలో శిక్షణ పొందిన డ్రైవర్లు లేకపోవడం వారిలో కొంతమంది లైసెన్సులు లేకపోవడం వల్లనే వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ ఆగ్రహం వ్యక్తం చేసింది వెంటనే సంబంధిత అధికారులు స్కూల్ విజిట్ చేసి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు లేకపోయినప్పటికీ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో వేల రూపాయల ఫీజులు దండుకుంటూ విద్యార్థుల



సంక్షేమంపై దృష్టి లేకపోవడం సరైంది కాదన్నారు ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను జిల్లాలో మరింత విస్తృతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మన ప్రగతి న్యూస్/మహబూబాబాద్ జిల్లా(ప్రతినిధి) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను జిల్లాలో మరింత విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మరియు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మహబూబాబాద్ ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో వరద బాధితులకు వారి గ్రామాలను సందర్శించి అత్యవసర సరుకులు, దుప్పట్లు, ఉన్ని దుప్పట్లు, వంట సామాగ్రి, దుస్తులు సకాలంలో అందచేశారని,జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాలపై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో సరిపడా రక్త నిల్వలు లేవని యువత ముందుకు వచ్చి మరిన్ని రక్త దాన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వచ్ఛంద సంస్థలు మరియు యువజన సంఘాల వారితో సమావేశం నిర్వహించాలని సూచించారు. మహబూబాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదివాసీ మండలాల్లోని వృద్ధులకు చలి మరియు వర్షాల నుండి రక్షణగా దుప్పట్లు, దోమతెరలు టార్పాలిన్ లు, హైజీన్ కిట్స్ అందచేయటం మంచి కార్యక్రమం అని అన్నారు.టిబి వ్యాధితో బాధపడుతున్న వారికి పోషక విలువలు కలిగిన పదార్థాలు గతంలో వలే మరి ఒక్కసారి ఇవ్వాలని తెలిపారు. గంగార%శీ% మండలంలోని 15 నుండి 20 సంవత్సరాల చిన్నారులకు పోషకాహారం అందచేయలని సూచించారు.గతంలో రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లాకు ఇచ్చిన అవార్డులను, ప్రశంస పత్రాలు ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి.వర ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ, కోశాధికారి మాధవ పెద్ది వెంకట్ రెడ్డి,ఎంసి సభ్యులు గొర్రె వెంకన్న,విశ్వేశ్వర రావు, డాక్టర్.సిహెచ్.సూర్య కుమారి,న్యాయ సలహా దారు కొండపల్లి కేశవరావు, పాల్గొన్నారు.



# ముస్తాబాద్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఆకస్మిక తనిఖీ

మనప్రగతి న్యూస్ / ముస్తాబాద్ : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతుగల్ లోహాఅధికారులు సర్వే చేస్తుండగా, శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడాతూ ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలోహా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు, మున్సిపాలిటీలోని వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని వివరించారు. క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

### - విద్యాలయాల తనిఖీ

తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట లోని ఎంపీపీఎస్, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పాఠాలు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎంత విద్యార్థులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

### - సిరిసిల్ల బల్దియా లో పరిశీలన

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా విభాగాల్లో పరిశీలించి, మున్సిపల్ మేనేజర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ భాస్కర్, డీఎల్ పీఓ నరేష్, ఎంపీఓ బీరయ్య ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి

## - మాజీ శాసన సభ్యులు జగ్గారెడ్డి

మనప్రగతి న్యూస్ / సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణలు చెప్పాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీ నుంచి పాత బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి శాంతితో, సుఖ శాంతులతో ఉన్నారంటే అది డా.బీఆర్.అంబేద్కర్ చలువే అన్నారు. రాజ్యాంగం వల్లే దేశం సుఖశాంతులతో ఉండడం సాధ్యమైందన్నారు. పార్లమెంట్ లో స్పీకర్ సాక్షిగా అంబేద్కర్ ను హోంమంత్రి అమిత్ షా కించ పరిచారన్నారు. రాహుల్ గాంధీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని పార్లమెంట్ లో ప్రశ్నించారు. కానీ ఇప్పటి వరకు క్షమాపణ చెప్ప లేదన్నారు. పార్లమెంట్ బీజేపీ ఎంపీలు రాహుల్ గాంధీని అడ్డుకున్నారు. అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా అంబేద్కర్ కు వెంటనే క్షమాపణ చెప్పాలని, క్షమాపణ చెప్పే వరకు వివిధ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. దేశంలో ప్రతి ఒక్కరూ




ప్రశాంతంగా ఉన్నారంటే అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అది సాధ్య మైందన్నారు. నాడు నెహ్రూ క్యాబినెట్ లో నే అంబేద్కర్ రాజ్యాంగం రాశారని అలాంటి అబేంద్కర్ ను బీజేపీ అవమానిస్తే రాహుల్ గాంధీ నిల దీస్తు న్నా రన్నారు. అందరూ అన్నదమ్ముల్లా కలిసుండాలనేది కాంగ్రెస్ సిద్ధాంతమన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం అని ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర కాంగ్రెస్ అన్నారు ఈ కార్యక్రమం లో సంగారెడ్డి మాజీ గ్రంథ లయ చైర్మన్ తొపాజీ అనంత కిషన్ , మండల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు




మనప్రగతి న్యూస్ / కేసముద్రం : సెయింట్ జాన్స్ స్కూల్ లో మేరి క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. పిల్లలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరిగాయి..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫాథర్ శ్రావణ్ కుమార్ రెడ్డి.ఫాథర్ వినయ్ కుమార్ రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది..

# గాయత్రి చక్కర కర్మగారంలో బిఎంఎస్ యూనియన్ ఘనవిజయం



మనప్రగతి న్యూస్ / పిట్లం : నిజాంసాగర్ మండలంలోని మాగీ గాయత్రి చక్కర కర్మగారంలో శనివారం జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో బిఎంఎస్ యూనియన్ ఘన విజయం సాధించింది. కర్మాగారంలో పనిచేసే 1087 మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించున్నారు. ఎన్నికల బరిలో బిఎంఎస్, ఐఎన్టీయూసీ, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ మూడు యూనియన్లు బరిలో నిలువగా బి ఎం ఎస్ యూనియన్ కు 93 ఓట్లు రాగా, ఐఎన్టీయూసీ యూనియన్ కు 47 ఓట్లు, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ కు 45 ఓట్లు వచ్చాయి. బిఎంఎస్ యూనియన్ ఘనవిజయం సాధించడంతో కర్మాగారం ఆవరణలో కార్మికులు టపాకాయలు కాల్చుతూ మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించుకున్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ కుటుంబానికి చెక్కు అందజేసిన ఎంపీఓ



మన ప్రగతి న్యూస్/ నడికూడ : నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కోడెపాక రాజయ్య ఇటీవలే మరణించగా.. వారి కుటుంబ సభ్యులను మండల పంచాయతీ అధికారి సి.చేతన్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెల్లించా ల్సిన పదివేల రూపాయల నగదును మృతుడి కుమారుడు మధుకర్ కు ఎం పీ ఓ అందజేశారు.పంచాయతీ కార్యదర్శి ఎన్.విద్యాసాగర్, మల్టీ పర్పస్ వర్కర్ల సంఘం నడికూడ మండల అధ్యక్షుడు రామన్న, ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్,కారోబార్ వినయ్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో గణిత దినోత్సవం



మన ప్రగతి న్యూస్/ పిట్లం : పిట్లం మండలం చిన్న కొడప్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం పాఠశాల ఉపాధ్యాయులు గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో గణిత ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిష్టయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రదర్శన తర్వాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినం 22 డిసెంబర్( గణిత దినోత్సవాన్ని) పురస్కరించుకొని గణితం క్విజ్, గణితమేల ,ఉపన్యాస పోటీ, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
ఆదివారం 22 డిసెంబర్ 2024

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి





మనప్రగతి న్యూస్ / పాలకుర్తి నియోజకవర్గ ప్రతినిధి : యువతతో పాటు ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2 కె రన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలు తీసుకుంటున్న వారి కుటుంబాలు ఛింద్రం అవుతున్నాయని యువతతో పాటు ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అవి వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా పెనుముప్పు గా మారుతున్నాయని తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా చేయాలి

## - మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి



మనప్రగతి న్యూస్ / ములకలపల్లి : ములకలపల్లి మండల కేంద్రంలోని శనగాపాటి సీతారాములు ఇంటి దగ్గర బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి హాజరై ఈ సమావేశాన్ని ఉద్దేశించి సున్నం నాగమణి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు ఎంపిక పారదర్శకంగా ఎంపిక జరగాలని ప్రభుత్వ అధికారులను కోరారు. అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన రాష్ట్రం మొత్తం 80 లక్షల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులందరికీ మంజూరు చేయాలని కోరారు. మన అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన దరఖాస్తులు మొత్తం 57,283, మండలాలు వారిగా అశ్వారావుపేట మండలం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 16,184, దమ్మపేట మండలం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 15,653, ములకలపల్లి మండలం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 10,838, చంద్రుగొండ మండలం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 9048, అన్నపురెడ్డిపల్లి మండలం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 5560 వచ్చాయి. ఏ గ్రామంలో ఏ రోజు సర్వే నిర్వహిస్తారో అంతకన్నా ముందు రోజే గ్రామంలో చాటింపు ద్వారా ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రజలను విస్మరిస్తే , ప్రజలకు అండగా నిలబతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శనగపాటి మెహరామణి, పార్టీ నాయకులు శనగపాటి సీతారాములు, బండి కొమురయ్య, పుష్పాల చందర్రావు, పుష్పాల హనుమంతు, పుష్పాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# టిసిఏ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ 2025 క్రికెట్ టోర్నీ



మనప్రగతి న్యూస్ / గజ్వేల్ రూరల్ : తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే జనవరిలో తెలంగాణ గోల్డ్ కప్ 2025 క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ స్టేట్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి,వెస్ట్ జోన్ ఇంచార్జ్ హరిచంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ తో పాటు 32 జిల్లాల్లో ఈసారి తెలంగాణ గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబరాలు నిర్వహిస్తామని ముందుగా నమోదు చేసుకున్న 32 జట్లకు మాత్రమే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే టోర్నీలో టాలెంట్ సెర్చ్ సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. విజేతకు జట్టుకు రూ. 50వేలు రన్నరప్ జట్టుకు రూ. 25 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మిగతా వివరాల కోసం 8501929739, 7780596892 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకోవాలి

## - గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా




మనప్రగతి న్యూస్ / గజ్వేల్ రూరల్ : ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ సిఐ సైదా మోటివేషన్ స్పీకర్ నళిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ, మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న విద్యార్థులు వారి భవిష్యత్తుని వ్యసనాల పేరిట నాశనం చేసుకుంటున్నరని అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్యార్థులు ఉన్నత శిఖరాలు తమ చదువులు కొనసాగించాలని,వారి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు,మత్తు పదార్థాల పేరిట వ్యాపారాలు చేసే వారిపై , దాన్ని తీసుకున్న విద్యార్థులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతయని సి ఐ సైదా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగ విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి. మాదకద్రవ్యాల వినియోగం పై ప్రాథమిక నివారణ చాలా ముఖ్యమని,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, మరియు పదార్థ వినియోగాన్ని నిరోధించడంలో పాఠశాల సిబ్బంది సంఘాలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి దూరం చేయడానికి పాఠశాలలు,విద్యా పిల్లల సంరక్షణ సంస్థల పరిసర ప్రాంతాలలో సమయానుకూలమైన చర్యల ద్వారా మాదకద్రవ్యాల విక్రయాలను నివారించాలని అన్నారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు ఇతర రకాల వస్తువులు విద్యా సంస్థల్లో చేరకుండా నిరోధించాలన్నారు. విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ మాదకద్రవ్యాల అమ్మకాలు నిషేధించబడటం పాఠశాలలు,విద్యా సంస్థలలో డ్రగ్స్ మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి మరింత అప్రమత్తంగా ఉండేలా విద్యార్థులను చైతన్యపరచాలి అన్నారు, డ్రగ్స్ మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క ముప్పును అరికట్టలాన్నారు, మాదకద్రవ్యాలు ఆల్కహాల్ వినియోగం సమస్యల నుండి విద్యార్థులను రక్షించుకునే బాధ్యత మన అందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ టీచర్స్ ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పి. గోపాల్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ జనరల్ సెక్రెటరీ కరుణాకర్ కోశాధికారి స్వామి అరోజెన్ సెక్రెటరీ వెంకట్, విజయ్,నరేష్ సుధాకర్ సభ్యులు రవి. సాయిబాబా లక్ష్మణ్ విజయ్ రాజు కోటేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా తన్నీరు శ్రీనివాస్







మనప్రగతి న్యూస్ / కుత్బుల్లాపూర్ నియోజక వర్గం : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జర్నలిస్టు కాలనీలోని చర్ల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో కాలనీ సభ్యుల అందరి ఆమోదం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, జర్నలిస్టు కాలనీ ఫౌండర్ ప్రెసిడెంట్, టియుడబ్ల్యూజే -143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా టియుడబ్ల్యూజే జిల్లా నాయకుడు కొలిపాక వెంకట్, కోశాధికారిగా ఓర్సు లింగస్వామి ఎంపికయ్యారు. అసోసియేషన్ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు గుంటూరు శేఖర్, దామర జగదీశ్వర్ గుప్తా, ఉద్దండపురం వెంకటేష్, సిరిగిరి శ్రీనివాస్, ఈనాడు నరసింహులు వ్యవహరిస్తారు. కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ముక్కర్ల లాలయ్య, నాగేంద్ర చారి, ఉపాధ్యక్షులుగా దేవేందర్ గుప్తా, శ్రీనివాస్, రాము యాదవ్, మల్లికార్జున్, జాయింట్ సెక్రెటరీలుగా కృష్ణ, మారుతి కుమార్, కెవి సత్యనారాయణ, పి శ్రీనివాసరావు, హబీబ్, కార్యవర్గ సభ్యులుగా వార్త గోవిందరావు, కే లక్ష్మణ్, కే రమేష్, మహేష్, లక్ష్మణ్, మనీ, శ్వేత శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీలోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

# గజ్వేల్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్

## - శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్



మన ప్రగతి న్యూస్ / గజ్వేల్ రూరల్ : భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం. ఈ సమస్య యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం ఈరోజు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి నిర్వహించడం ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా పార్క్ చౌరస్తా,కోట మైసమ్మ,పిడిచేడు రోడ్,గవర్నమెంట్ హాస్పిటల్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు,తొగుట సిఐ లతీఫ్,గజ్వేల్ ఎస్ఐలు యాదవ రెడ్డి శంకర్,ఆర్ఎఎఫ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది 84 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# సర్వ మతాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి

## - సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





మనప్రగతి న్యూస్ / పాలకుర్తి నియోజకవర్గ ప్రతినిధి : సర్వ మతాల అభ్యున్నతికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్ లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్రెష్ట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీక అని అన్నారు. క్రిస్మస్ వేడుకలను శాంతియుత వతావరణం లో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు ఫ్రెష్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ వేడుకల సందర్భంగా అధికారికంగా శుభాకాంక్షలు తెలపాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో క్రిస్టియన్లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, క్రిస్మస్ వేడుకల పర్యవేక్షకులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వాంకుడోత్ హనుమాన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో ఏ రాములు, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ లతోపాటు పాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒకరు కరాటే నేర్చుకోవాలి

## - నాగార్జున సాగర్ సిఐ బీషన్న



మనప్రగతి న్యూస్ / నాగార్జున సాగర్ ప్రతినిధి : నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ లోని స్కూల్ ఆఫ్ ఆక్స్ ఫర్డ్ లో శనివారం జరిగిన జంబు కా ఏషియన్ షిటో రై కరాటే డూ ఫెడరేషన్ మార్షల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో ,బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్, కార్య క్రమం జరగటం జరిగింది . ఈ కార్యక్రమంలో రెండు కాలనీలకు చెందిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ లోకి వెళ్ళటానికి విద్యార్థులు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ బీషన్న విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాత్ర చాల కీలమైనదని ముఖ్యంగా విద్యార్థులు ప్రాధమిక పాఠశాల లోనే మంచి ఆశయాలు, లక్ష్యాలు చేరటానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని నేర ప్రవృత్తి కి దూరంగా ఉండాలని వారు మంచి ఆశయంతో ముందుకు వెళ్ళేటట్లు తలిదండ్రులు నిరంతరం ప్రోత్సాహించాలని ముఖ్యంగా మహిళల పట్ల, పాఠశాల,కళాశాల యందు, ఆఫీసులో, బస్ స్టాప్ ల యందు విద్యార్థునులు ఎక్కడ పడితే అక్కడ లైంగికంగా వేధింపులకు గురవుతున్న సంఘటనలు జరుగుతున్నాయని ,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ,గురించి ప్రతి ఒక్క టీచర్ పిల్లలకు తెలియచేయాలని అలాంటి సమయంలో తనకు తాను ఆత్మ రక్షణ కోసం, కరాటే, ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనివలన ఏకాగ్రత పెరగటం, శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పని చేయటమే కాకుండా బద్ధకం నుండి విముక్తి పొందటానికి ఇదొక మంచి అవకాశం అని ఆయన తెలియజేశారు. తర్వాత చీఫ్ ఎక్షామినర్ చిహన్ దుర్గా ప్రసాద్, కరస్పాండెంట్ నకుల రావు మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తిత్వం కోసం క్రమ శిక్షణ తో కూడిన జీవితం అలవాటు కావాలంటే కరాటే ఉత్తమమైనదని ప్రతి సంవత్సరం మంచి నైపుణ్యం తో కూడిన శిక్షణ కార్య క్రమం ఏర్పాటు చేస్తామని తల్లిదండ్రులు పూర్తి సహయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ శివకుమార్, నకులు రావు, ఎస్ ఐ సంపత్ గౌడ్ ,పాఠశాల ఉపాధ్యాయుల బృందం మొదలైన వారు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహణ



మనప్రగతి న్యూస్ /మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి : మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ హర్షోల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ చైర్మన్ సంగని రాజు విద్యార్థులు తయారు చేసిన రకరకాల వంటకాలను ప్రశంసిస్తూ, ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించడానికి విచ్చేసిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్‌లను కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ స్కూల్ యాజమాన్యం సత్కరించింది. అనంతరం వారు ఫెస్టివల్‌ను సందర్శించి విద్యార్థుల క్రియాశీలతను మెచ్చుకున్నారు. ఈ వేడుకలో జోనల్ మేనేజర్ జావేద్, స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ గౌడ్, స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం




మనప్రగతి న్యూస్ / సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా , పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాచారం మేరకు శుక్రవారం నాడు సాయంత్రం 5 గంటల సమ యంలో ఇస్నాపూర్ గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు అను మానా స్పదంగా తిరుగుచుండగా, వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు మహ్మద్ సలీం అబ్దుల్ హమీద్ షైక్, ముఖేష్ దూబే అని తెలిపినారని, అట్టి వ్యక్తులను సోదా చేయగా వారి వద్ద 1000 గ్రాముల ప్రభుత్వ నిషేదిత ఎండి ఎం ఏ, డ్రగ్స్ గుర్తించడం జరిగింద న్నారు. ఇట్టి డ్రగ్ ను ఢిల్లీ లో ఉంటున్న జేమ్మి, జీన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసి, హైదరాబాద్ లో నూతన సంవత్సర వేడుకల కోసం కస్టమర్లకు అమ్మేందుకు గాను హైదరాబాదులో ఉంటున్న షైక్ అమీర్ అనే వ్యక్తికి అమ్మేందుకు తీసుకొనివచ్చినట్లు తెలియ జేశా రు అన్నారు. వీరితో పాటు రయిజ్ ఖాన్, నివాసం ముంబై అనే వ్యక్తి కూడా ఇదే విధంగా నిషేదిత డ్రగ్ ను తెచ్చి అమ్ము తుంటాడని నేరస్తుల విచారణలో తెలిసింది. ఇట్టి కేసులో పట్టు బడిన పై ఇద్దరి వ్యక్తుల నుండి స్వాదీనపరుచుకున్న 1000 గ్రాముల నిషేదిత ఎండి ఎం ఏ డ్రగ్స్ విలువ సుమారు 1- కోటి రూపాయల విలువ ఉంటుంద న్నారు. పట్టుబడిన డ్రగ్ తో సహా నిందితులిద్దరిని పటాన్చెరు పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి క్రైమ్ నెంబర్ 1212/2024 సెక్షన్ 8 సి, 22 సి, 29 ఆఫ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్-1985 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. స్వాధీనం చేసుకున్న సొత్తు జీ 1000 గ్రాముల నిషేదిత ఎండి ఎం ఏ డ్రగ్స్, 04 సెల్ ఫోనులు స్వాదీనం చేసుకోవడం జరిగినది. నిందితులు మహమ్మద్ సలీం అద్బుల్ హమీద్ షేక్ అలియాస్ సలీం తండ్రి అద్బుల్ హమీద్ షేక్, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి ,హమాలీ, నివాసం, ఇస్లాంపుర, ముంబై, మహారాష్ట్ర, ముఖేష్ దూబే తండ్రి కమలేష్ దూబే, వయస్సు 30 సంవత్స రాలు నివాసం,ముంబై, మహారాష్ట్ర, సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మీ పరిసర ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్య కలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా నార్కోటిక్ వారి ఫోన్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించవలసిందిగా సూచించా రు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచా బడతాయి. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.

# మూతపడ్డ మండల విద్యా వనరుల కేంద్రం

- సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసేది ఎప్పడు
- ఎమ్మార్సీ తాళాలు తీసేది ఎప్పుడు




మన ప్రగతి న్యూస్ / ఖానాపురం : గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా జీవో కాపీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని మండల విద్యా వనరుల కేంద్రానికి తాళం వేసి 13 రోజులుగా పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని ఖానాపురం మండల విద్యావనల కేంద్రంలోని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని , ముఖ్యమంత్రి వెంటనే చొరువ తీసుకొని మా బతుకుల్లో మా జీవితాల్లో వెలుగు నింపుతాడని ఆశిస్తున్నామని అన్నారు.

# నడికూడ వాసికి లైబ్రరీ సైన్స్ లో డాక్టరేట్



మనప్రగతి న్యూస్ / నడికూడ : హనుమకొండ జిల్లా నడికూడ గ్రామానికి చెందిన ఎలగందుల రాజమౌళి (రిటైర్ హెడ్ మాస్టర్) కుమారుడు ఎలగందుల రమేష్ కు కుప్పం ద్రవిడియన్ యూని వర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. గ్రంథాలయ శాస్త్రంలో " క్వాలిటీ ఆఫ్ వర్క్ లైఫ్ లైబ్రరీ ప్రొఫెషనల్ ఇన్ సెలెక్టెడ్ అటానమస్ ఇంజ నీరింగ్ కాలేజ్ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్" అనే అంశంపై డాక్టర్ ఎం. అంజయ్య పర్యవేక్షణలో చేసిన పి హెచ్ డి పరిశోధనకుగాను డాక్టరేట్ లభించింది. లైబ్రేరియన్ గా 25 సం"రాల అనుభవం గల రమేష్ ప్రస్తుతము హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో గ్రంథ పాలకునిగా పనిచేస్తున్నాడు. గత 25 సం"రాలలో పలు జాతీయ అంతర్జాతీయ సెమినార్ లలో పాల్గొని, పలు ప్రశంస పత్రాలను అందుకున్నారు. గ్రంథాలయ శాస్త్రానికి చేసిన సేవకు గాను ఇటీవల మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ ద్వారా ఉత్తమ గ్రంథపాలకునిగా అవార్డు అందుకు న్నారు. డాక్టరేట్ పట్టా పొందిన రమేష్ నడికూడ గ్రామంలో ఎస్ ఎస్ సి వరకు విద్యను అభ్యసించారు. కాకతీయ విశ్వ విద్యాలయంలో డిగ్రీ మరియు పీజి పూర్తిచేశారు. డాక్టరేట్ పట్టా పొందిన రమేష్ ను గ్రామస్తులు అభినందించారు.

# ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే చల్లా ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



మన ప్రగతి న్యూస్/ నడికూడ : మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం ఉపాధి కల్పన కొరకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం పరకాల మరియు దామెర మండలంలోని గ్రామాలకు చెందిన 650 మంది మహిళలకు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి,శిక్షణ పూర్తయిన తర్వాత శనివారం కుట్టు మిషన్లు అందజేయ డానికి పరకాల పట్టణానికి విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి లను కలిసి పుష్పగుచ్చం అందచేసిన నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), మదారం పిఏసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, నడికూడ మండల మాజీ ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్,మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు సుధాటి వేంకటేశ్వర్ రావు, తిప్పర్తి సాంబశివరెడ్డి, నడికూడ మాజీ ఎంపీటీసీ అప్పం చేరాలు, కౌకొండ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోశాల అశోక్, ప్రధానకార్యదర్శి రాసమల్ల మల్లికార్జున్, మండల యూత్ నాయకులు గుడి కందుల శివ,దోమ పవన్,తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండల కేంద్రంలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



మనప్రగతి న్యూస్ / సంగెం : జీసస్ లైట్ మినిస్ట్రీ సంఘ కాపరి సుక్క రాజు ఆధ్వర్యంలో సంగెం గ్రామంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుమ్మడి హరిబాబు, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు ఏపీర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, మండల సీనియర్ నాయకులు పులి సాంబయ్య, మండల సమన్వయ కమిటీ సభ్యులు కండగట్ల నరహరి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుండేటి రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఆగపాటి రామకృష్ణ, ఎన్. ఎస్. యు. ఐ.నాయకులు తాటికొండ సాయి, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు తాటికొండ శ్రావణ్ కాంగ్రెస్ నాయకులు మెట్టుపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల మోహన్, నల్ల తీగల రవి తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మైనారిటీ బాలికల పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు





మనప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్ : శ్రీనివాస రామాంజనేయుల జన్మదిన రోజున పురస్కరించుకొని రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల ( గర్ల్స్.1)విద్యార్థులు తేదీ 21 -12 శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రధానోపాధ్యాయురాలు నదియా, కు ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

# జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ ని కలిసిన చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్




మనప్రగతి న్యూస్ / మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి డివిజన్‌లో ఎదురవుతున్న పలు సమస్యల పరిష్కారానికి సంబంధించి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ ని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.

చర్చించిన ముఖ్య అంశాలు :

1. సాయి నగర్ నుండి డి-మార్ట్ రోడ్ వరకూ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం - శివ సాయి నగర్ మీదుగా డ్రెయిన్ సమస్యను తీర్చడంపై దృష్టి పెట్టడం.
2. స్ట్రీట్ లైట్స్ పోల్స్ మంజూరు %-% కాలనీల్లో మెరుగైన లైటింగ్ సౌకర్యం కోసం స్ట్రీట్ లైట్స్ పోల్ సాంక్షన్ కోరడం.
3. పెండింగ్ కమ్యూనిటీ హాల్స్ %-% డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ కోసం చర్యలు తీసుకోవాలని అభ్యర్థన.
4. సిసి రోడ్లు మరియు శానిటేషన్ సిబ్బంది పెంపు %-% కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణం, శానిటేషన్ సిబ్బంది సంఖ్య పెంచాలని సూచన.

ఈ అంశాలపై హేమంత్ కుమార్ పాటిల్ సానుకూలంగా స్పందించి, అవసరమైన అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# చేపల వేటకు వెళ్లిన మామా అల్లుడు మృతి



మనప్రగతి న్యూస్/ గజ్వేల్ రూరల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మల్లన్న సాగర్ లో చేపల వేటకు వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన మామా అల్లుడు ఇద్దరు మృతి చెందారు.మృతులు మామ అల్లుళ్లు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ గ్రామానికి చెందిన శివకుమార్(30),రాయపోల్ మండలం ఎలుకంటి గ్రామానికి చెందిన కిష్టయ్య(52)గా గుర్తించిన కుకునూరుపల్లి పోలీసులు మృతదేహాలను గజ ఈతగాళ్ల తోటి వెలికి తీసీ,గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుల వివరాలు కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం గొడుగు శివకుమార్ తండ్రి పేరు రాజయ్య నివాసం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్,అతనికి ఒక కొడుకు నిశాంత్,ఒక కూతురు అన్య,భార్య నాగరాణి వున్నారు.శివకుమార్ శుక్రవారం రోజు మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో మామ కిష్టయ్యతో కలిసి చేపల వేటకు వెళ్లారు.మల్లన్న సాగర్ ప్రాజెక్టు కెనాల్ లో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు అల్లుడు మామ మరణించడం జరిగినది.వారిని శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో బట్టలు,బండి, చెప్పులు ఆనవాళ్లుగా గుర్తించి మల్లన్న సాగర్ కెనాల్ లో వెతకడం జరిగినది.కుకునూరుపల్లి పోలీసులు మృతదేహాలను గజ ఈతగాళ్ల తోటి వెలికి తీసీ,గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# టిజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి జన్మదిన సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి జన్మదిన సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు.అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాజా ఫసియుద్దీన్,జిల్లా కార్యదర్శి గోపరాజు వెంకన్న,మండల అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ,జర్నలిస్ట్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం

మనప్రగతి న్యూస్ / భూదాన్ పోచంపల్లి : అంబేద్కర్ పై అనూష వ్యాఖ్య లను నిరసిస్తూ శనివారం నాడు భూదాన్ పోచంపల్లి లో సిపిఎం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ప్రసాదం విష్ణు, డి జగన్, ఏం .మధు, వడ్డేపల్లి యాదగిరి, పొన్న మోని కృష్ణ, బుగ్గ లక్ష్మయ్య తో పాటు పలువురు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు వెండి పథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు





మన ప్రగతి న్యూస్/మంచిర్యాల జిల్లా ప్రతినిధి : మంచిర్యాల జిల్లా వాసులు రాష్ట్రస్థాయి పోటీల్లో హైదరాబాద్ షేక్పేట్ లోని బాక్సింగ్ హాల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు రెండు వెండి పథకాలు సాధించారు. ఇ.తిరుపతి గుడిపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాయ్స్ స్కూల్, జి.శాన్వి ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లో చదువుతుంది.ఇద్దరు క్రీడాకారులు వెండి పతకాలు సాధించారు.గెలుపొందిన క్రీడాకారులను అసోసియేషన్ జిల్లా ఛైర్మెన్ నిట్టూరి మైసూర్ కార్యదర్శి రాజ్ కుమార్,అధ్యక్షులు పాదం రవీందర్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ పిడి సురేష్ అభినందనలు తెలియజేశారు.

## పాఠశాలకు ఆడియో సిస్టం బహుకరణ



మనప్రగతి న్యూస్ / మంగపేట : మంగపేట మండలంలోని ఎంపీయూపీఎస్ కొత్తబెస్త గూడెం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయిరాలు రమాదేవి వారి కుటుంబ సభ్యులు వరంగల్ డిఎస్ఓ డాక్టర్ శ్రీనివాస్ పాఠశాలకు ఆడియో సిస్టం విత్ బ్లూటూత్ ఉపకరణాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారిని పి.మేనక మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు రమాదేవి వారి కుటుంబ సభ్యులు సహకరించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు బ్లూటూత్ ద్వారా పాఠాలను కూడా వినిపించే విధంగా ఉపయోగకరమైన ఉపకరణాన్ని బహుకరించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా భద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమాదేవి కుమారుడు ఉజ్వల్, కోడలు సాయి శైలజ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణకు ప్రభుత్వం ముందడుగు

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భూధాన్ పోచంపల్లి మండలం జలాల్పూర్ చెరువు వద్ద చోటుచేసుకుంటున్న ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ముందడుగు వేసింది.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషితో కొత్తగూడెం - భూదాన్ పోచంపల్లి ఆర్ అండ్ బి రోడ్డుతో పాటు జలాల్పూర్ చెరువు వద్ద రోడ్ సేఫ్టీ రోడ్డు మార్కింగ్,సైన్ బోర్డులు,మెటల్ తో రక్షణ కవచంలను ఏర్పాటు చేయుటకు రూ.20 లక్షల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు.త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

## కుర్తిలో ఉచిత వైద్య శిబిరం



మనప్రగతి న్యూస్/ పిట్లం : పిట్లం మండలం కుర్తి గ్రామంలో సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 150 మందికి డాక్టర్ వాగ్దేవి సామినేని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి , సురేష్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసు జననం ప్రపంచానికి మార్గదర్శకం - ఎస్ఐ సంపత్ గౌడ్




మనప్రగతి న్యూస్ / నాగార్జున సాగర్ ప్రతినిధి : నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ విచ్చేశారు ఆ తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ లలిత కరస్పాండెంట్ సిస్టర్ మతినా కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సిస్టర్ లలిత మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, శాంతి సర్వభౌమత్వానికికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అని విద్యార్థులందరు కలిసి ఉండాలని అన్నారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమన్నారు. తర్వాత. ఎస్ ఐ సంపత్ గౌడ్ మాట్లాడుతూ అందరు యేసుక్రీస్తు అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులందరు నిలవాలని ఆయన కోరారు,జీవితం యొక్క పరిపూర్ణత యేసు నందు గుప్తమై ఉందని ఈ సందర్భంగా అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పశువులపాక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్యాలు, సరదా ఆటల పోటీలు నాటికలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు శివకుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# సబ్ జైలు లో ఉచిత వైద్య శిబిరం



మన ప్రగతి న్యూస్/ పరకాల : పరకాల పట్టణములో గల సబ్ జైలు లో ఉచిత వైద్యశిబిరం ను శనివారం నిర్వహించారు. నడికూడ మండలం రాయపర్తి పి హెచ్ సి డాక్టర్. కొక్కొండ దివ్య ఆధ్వర్యంలో సబ్ జైలు లో గల ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స అందచేశారు. ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. రక్త పరీక్షలు, మధుమేహం, కొలెస్ట్రాల్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్ టెస్ట్ మ్యాచ్ చేయడం జరిగింది. ఈ క్యాంపును పరకాల సబ్ జైలు సూపర్టెండెంట్ ప్రభాకర్ రెడ్డి ఏర్పాటుతో నిర్వహించారు. ఇలాంటి క్యాంపులు తరచు నిర్వహిస్తామని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషన్ సంపత్, హెల్త్ అసిస్టెంట్ లు వేణు గోపాల్, విద్యాసాగర్ మరియు ఏ ఎన్ ఎం సునీత, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు పథకాలను రైతులు వినియోగించుకోవాలి

### - రీజనల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం







మనప్రగతి న్యూస్ / నడికూడ : నడికూడ మండలంలోని రైతులు బ్యాంకు పథకాలను వినియోగించు కోవాలని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం కోరారు. పరకాల ఎస్ బి ఐ శాఖ ఆధ్వర్యంలో నడికూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. అనంతరం రీజనల్ మేనేజర్ రహీం మాట్లాడుతూ.. బ్యాంకు ఋణం తీసుకోవడంతో పాటు చెల్లించడం కూడా ముఖ్యమని, చెల్లించలేని పరిస్థితిలో ఉంటే బ్యాంకు అధికారు లను కలిసి ఇబ్బందులు చెప్పుకో వాలన్నారు. బ్యాంకులు, రైతులు ఎప్పటికి ఉంటాయని, రైతులు వాటిని తమవిగా భావించి,సేవలు పొందాలని ఆర్. ఎం. కోరారు. తక్కువ వడ్డీ తోటి రైతులకు పంట రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. మరియు మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు సాగు చేయడం మానెస్తే, ప్రజలకు ఆహార ధాన్యాల కొరత వస్తుందని అన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న పథకాలతో వ్యవసాయంలో రాణించాలని కోరారు.రైతులు తమ కుమారు లను కూడా సాగు వైపు ప్రోత్సాహిం చాలని అన్నారు. ఈ సందర్బంగా గ్రామస్తులు గ్రామంలో బ్యాంకు బ్రాంచ్ లేదా ఏటిఎం ఏర్పాటు చేయాలని ఆర్ ఎం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఐదుగురు రైతులను సన్మానిం చారు.మూడు మహిళా సంఘాలకు లోన్ మంజూరు చెక్ లను ఆర్ ఎం అందించారు. ఏపిఎం రమాదేవి, వరంగల్ చీఫ్ మేనేజర్ త్రివేణి, పరకాల బ్రాంచి మేనేజర్ సతీష్, గ్రామ పెద్దలు చేరాలు, మలహాల్ రావు, రమేష్ లు పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా.. ప్రజలతో ఉంటా.. ప్రజల్లో ఉంటా..

### - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి







మనప్రగతి న్యూస్ / పరకాల : పదవనేది శాశ్వతం కాదని పదవున్నా.. లేకున్నా.. ప్రజలతో ఉంటా.. ప్రజల్లోనే ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ లో పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరకాల మరియు దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందచేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లా డుతూ..పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు.సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడింది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలా ఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సంగెం,గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూ సేకరణకు రైతుల సహకారం ఎంతో ఉందని,వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు.భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు.వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన మీ అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు.అందుకోసమే నియోజకవర్గంలో ఉచితంగా కుట్టు మిషన్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. అందుకు సహకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు.మీకిచ్చిన కుట్టు మిషన్లతో మీ కుటుంబానికి ఆర్థికం గా ఆసరాగా ఉండేలా పని చేసుకోవాలని మహిళలకు సూచించారు. త్వరలోనే మిగిలిన గ్రామాల మహిళలలకు కుట్టు మిషన్లు అందచేస్తామన్నారు.అదేవిధంగా ఆత్మకూరు,గీసుగొండ,సంగెం మండలాల లో కూడా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలన్నారు.మీ అందరి దీవెనలతో గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోస పోయామని ప్రజలు భావిస్తున్నారు. అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రజాపాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారన్నారు.మీ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.సంవత్సర కాలం కాంగ్రెస్ పాలన వాళ్ళ మల్లి 5 ఏండ్లు వెనక్కి వెళ్లిందన్నారు.

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..

ఇంత గొప్ప కార్యక్రమ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. జనగామలో ఏర్పాటు చేయాల్సిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను చల్లా ధర్మారెడ్డి కోరిక మేరకు పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎవరైతే కుట్టు మిషన్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందు తారో వారికే కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మీకిచ్చిన మిషన్ల పై పనిచేస్తూ ఆర్థికంగా పురోగతి సాధించి మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకోసం భూసేకరణలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతో కృషి చేసారు.ప్రపంచ దేశాల్లోని గొప్ప పేరు గాంచిన పరిశ్రమల ఏర్పాటుకు కేసీఆర్, కేటీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తు న్నారన్నారు.ఆరు నెలలుగా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు.మీ కేసులకు,కుట్రలకు భయపడే వాళ్ళం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ,పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కురుమ సాయిబాబా



మనప్రగతి న్యూస్ / ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలం రేపల్లెవాడ గ్రామంలోని పిట్ల స్వప్న హైదరాబాద్ నుండి ఎల్లారెడ్డి కి వస్తుండగా కోల్చారం దగ్గరా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంలో డివైడర్ కు డీకోని క్రిందపడి చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా రేపల్లెవాడ గ్రామానికి వెళ్ళి స్వప్న గారికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి ఆధర్య పడద్దు ధైర్యంగా ఉండాలని మనో ధైర్యం గా ఉండాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే మదన్మోహన్ గారి దృష్టికి తీసుకెళ్ళి కుటుంబానికి అన్నివిధాలుగా మరింత అండగా ఉంటామని భరోసానిచ్చారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి - జట్టి రవికుమార్

మనప్రగతి న్యూస్ / జఫర్గడ్ : పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ని అవమానించడం సిగ్గు చేటని అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎం పి పి యస్ వ్యవస్థాపకులు జట్టి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో జెట్టి రవి కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం మాత్రమే పార్లమెంటరీ చట్టసభల్లో ఉండి మంత్రి పదవులు అనుభవిస్తున్నారంటే అది కేవలం అంబేద్కర్ చలువ అనే నిజాన్ని కూడ మరచి నోటికొచ్చినట్టు మాట్లాడుతే భావి తరాల వారు రాబోయే రోజుల్లో మిమ్మల్ని మీ చరిత్రను తిరగరాసే పనిలో నిమగ్నమైతారు దేవుడిని పూజించు కోవడానికి దేవాలయానికి వెళ్ళొచ్చు, అలాంటప్పుడు అత్యున్నతమైన భారత పార్లమెంటు చట్టసభల్లోకి రావడం దేనికి మీకు నిజంగా దేశం మీద ప్రేమ అనురాగం ఉంటే పూజ్య అంబేద్కర్ లాగా జీవితాలను త్యాగం చేసి మాట్లాడడం మంచిది త్యాగానికి ఒకడు నేడు భోగానికి ఒకడు అన్న చందంగా ఉందన్నారు. అంబేద్కర్ భారతజాతియే గాక ప్రపంచం గర్వించదగ్గ ముద్దుబిడ్డ. అలాంటి మహానుభావుడి పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.. అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో మైనారిటీ బాలికల విభాగం విద్యార్థుల ఎంపిక



మనప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్ : సీఎం కప్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అథ్లెటిక్ లో జమ్మికుంట ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థినిలు జిల్లా లెవల్ కు ముగ్గురు విద్యార్థినిలు స్టేట్ లెవల్ కు ఎంపిక అయ్యారు, ఇందులో 1, ఆశా బేగం, 2,జోయ, 3,ప్రణవి ఎంపిక అయ్యారు, ఈ సందర్భంగా 12 మంది విద్యార్థినిలు మైనారిటీ బాలికల పాఠశాల నుండి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని, పి ఈ టి టీచర్ హఫ్స విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం..!!

మొదటిపేజీ తరువాయి.. నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

## ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థలపరిశీలన చేసిన కౌన్సిలర్ సాంబయ్య



మన ప్రగతి న్యూస్ /నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా పరిష్కరించడానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన 22వ డివిజన్ కౌన్సిలర్, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,ఏ ఈ విజయభాస్కర్ ,లైన్మెన్ రాజు ,కాంగ్రెస్ యూత్ నాయకులు సాయి పటేల్ ఎన్ ఎస్ యు ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు.

## బీసీ సమాజం ఏకం కావాలి

**- బిసి పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆంబోతు రాజు యాదవ్**



మనప్రగతి న్యూస్ / నర్సంపేట : స్థానిక బిసి పవర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆంబోతు రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బీసీ సమాజాన్ని ఏకం కావాల్సిన అవసరం ఉందని, ఓ బలమైన బీసీ నాయకుల్లారా మేల్కోండి.. జాతికి సేవ చేసే సమయం ఆసన్నమైందని అన్నారు. గత 10 నెలలుగా భారత చైతన్య యువజన పూలే వారసుల రాజ్యం బి సి పవర్ ఆధ్వర్యంలో బీసీల చైతన్యం చేయించే కార్యక్రమాలు బీసీలకు బాధ్యతలు ఒప్పజెప్పడంలో బీసీ పవర్ ముందుకు సాగుతుందని, ఆగస్టు నెలలో హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన బీసీ సత్యాగ్రహ దీక్ష నుండి.. బీసీలమంతా ఏకమనే ఒక నినాదాలు అక్కడి నుండి ఇవ్వడం జరిగింది. అప్పటినుండి బీసీలు కొంతమేరకు విజయం సాధించినప్పటికీ సమగ్ర కుల జన గణన త్వరగా పూర్తి కావాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని... అన్ని రాజకీయ పార్టీలు బీసీ నాయకత్వం వైపు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతూ... బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆబోతు రాజు యాదవ్ కోరుకుంటూ... బలమైన బీసీ నాయకులు ఈ బీసీ పవర్ కు అండగా నిలవాల్సిన అవసరం ఉందని... బీసీల హక్కులకు.. ఎక్కడ భంగం కలగకుండా పోరాడడంలో బీసీ పవర్ ముందుంటుందని తెలిపారు. గతంలో యువజన సంఘాల సమైక్య అధ్యక్షులుగా, బీసీ కులాల ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులుగా, గొల్ల కురుమ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన నేను... సత్యాగ్రహ దీక్షకు ముందు గొల్ల కురుమల సంఘానికే పని చేయాలని నిర్ణయించుకున్న నాకు... సత్యాగ్రహ దీక్ష స్ఫూర్తిగా... బీసీల కోసం ఓ బలమైన నాయకులు పనిచేస్తే... బీసీలంతా అక్కున చేర్చుకుంటారని తెలుసుకొని... బీసీల కోసం గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్న వారిని కలుపుకొని వారి సలహాలు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ పవర్ కార్యాచరణ ఉంటుందని ఈ సందర్భంగా తెలియ జేశారు.

## గీతాంజలి హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



మనప్రగతి న్యూస్/ నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగా 150 గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో భాగంగా ప్రదర్శించారు. వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు మరియు పరిశోధనలు తయారుచేసి అది ఉపయోగించే విధానంలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును, మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికి రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను వివరించి, గణిత శాస్త్రం సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం అతి చిన్న వయసులో గొప్ప గణిత శాస్త్ర మేధావి అయిన విధానం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. పిల్లలందరూ మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ , ఇంచార్జ్ రాధా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పవన్, కృష్ణ ,బిక్షపతి, లతా, జ్యోతి, సమత, ఆరిఫా మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మనప్రగతి న్యూస్ / ఎల్కతుర్తి : మండలం లోని శాంతినగర్ గ్రామంలోసెయింట్ ఆన్స్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి సిస్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే క్రిస్మస్ వేడుకలను తరగతులు ఎల్కేజీ నుండి 8వ తరగతి విద్యార్థులు అందరూ విద్యావంతులు కావాలని ఉన్నత చదువులు చదువుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులతో ఆటపాటలతో నృత్యాలతో కేరింతల నడుమ పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేకును ఫాదర్ బాల స్వామి కేక్ కట్ చేసి విద్యార్థులకు విద్యార్థినిలకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయురాలకు కేకు అందియడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిస్టర్ సౌభాగ్య, సిస్టర్ రాణి,ఎం ఉషారాణి, ఏ ప్రమీల,టి రేవతి, ఎం సుమాంజలి, టి భవాని, ఎం అనిత, టి శ్రావణి, కె ప్రత్యూష, జి సుమతి. ఈ ఆరతి. జి అరుణపూర్ణ. ఆర్ మౌనిక, జి నీరజ, ఈ క్రిస్మస్ వేడుకలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలి

**- ప్రజా సంఘాల డిమాండ్**



మనప్రగతి న్యూస్ / లింగాల గణపురం : జనగామ జిల్లా లింగాల మండలం మన ప్రగతి ప్రతినిధితో మాట్లాడుతూ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రజాసంఘ నాయకులు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు తోటి దేవదానం జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ అమిత్ షా వాఖ్యలను ఖండిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో శ్రేయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని వృద్ధి చేసేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడే నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ మన ధర్మాన్ని అమలు చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. అంబానీ ఆదానీలకు విడియం చేస్తూ కార్పొరేట్ సేవ లో మునిగిపోయిందని ఆరోపించారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమాజాన్ని వృధా చేయడం సరైనది కాదని ఇతవు పలికారు ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఈదునూరి మదర్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్ అంబేద్కర్ హిట్టు కన్నార పరశురాములు కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెల్లో లలిత కెవిపిఎస్ మహిళా కు కన్వీనర్ ఎండి ఇథియా సుల్తానా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం తదితరులు పాల్గొన్నారు.


## ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం - కడియం కావ్య



మనప్రగతి న్యూస్ / లింగాల గణపురం : జనగామ జిల్లా పల్లెల నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ 2024 ముగింపు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్బుగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు పిల్లలందరికీ చదువుతూ పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం కావాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలియశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఉపాధ్యాయులు క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పండుగను విజయవంతం చేద్దాం

**- గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్**




మనప్రగతి న్యూస్ / నర్సంపేట : ప్రతి ఏటా ఎందరో మంది పుస్తక ప్రియులను ఆకర్షించే హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఈనెల 19న ప్రారంభమైందని, 11 రోజులపాటు కొనసాగనున్న బుక్ ఫెయిర్ ను విద్యార్థులు, తల్లిదండ్రులు, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో సందర్శించి విజయవంతం చేయవలసిందిగా ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ కోరారు. ఈనెల 23న హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో నిర్వహించనున్న సదస్సులో రవికుమార్ ప్రసంగించనున్నారు. ప్రతి ఏటా నిర్వహించబడే అతిపెద్ద పుస్తకాల పండుగను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటు, పుస్తక పఠనాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు. లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో త్వరలో మరిన్ని గ్రంథాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'బుక్ ఫెయిర్ ను సందర్శిద్దాం' అనే పోస్టర్ ను నిర్వాహకులు కాసుల రవికుమార్ శోభారాణిలు ఆవిష్కరించారు.

## వివాహేతర సంబంధం తో మహిళా దారుణ హత్య

- ❖ కాటారం మండలం అంకుసాపూర్ అడవి లో దారుణ ఘటన
- ❖ పోలీసులకు లొంగిపోయిన నిందితుడు ఇనుగాల రమేష్



మనప్రగతి న్యూస్ / కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుసాపూర్ శివారు అడవి లో ఓ మహిళ దారుణ హత్య కు గురైంది. స్థానికుల కథనం ప్రకారం భూపాలపల్లి మండలం కమలపూర్ గ్రామానికి చెందిన కాలువ శైలజ(38) తో కాటారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన ఇనుగాల రమేష్ (40) గత కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం పెట్టుకోవడం జరిగింది. అతని భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అతని భార్య పలుమార్లు హెచ్చరించారు. కుటుంబంలో అనేక సార్లు భార్య భర్తల మధ్య తరచుగా గొడవలు జరిగాయి. అయిన ఇనుగాల రమేష్ భార్య మాట వినకుండా కాలువ శైలజ తో వివాహేతర సంబంధం కొనసాగించాడు. గతంలో మృతురాలి బావ బొల్లి బాలమల్లేష్,మరిది చిర్ర శ్రీనివాస్ తో గొడవ కూడ జరిగింది. అందులో భాగంగా గ్రామ పెద్ద ల సమక్షంలో పంచాయతీ నిర్వహించి ఇకముందు మీరు ఇద్దరూ ఘర్షణ పడొద్దని గ్రామ పెద్దలు ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. అంతటితో ఆగకుండా శైలజ భూపాలపల్లి పోలీసు స్టేషన్ లో రమేష్ పై ఫిర్యాదు చేసింది. ఇరువర్గాలను పోలీసులు పిలిచి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాకొమ్మని సూచించారు. పెద్ద మనుషులు పంచాయతీ నిర్వహించి ఇకనుంచి మీరు ఇద్దరూ కలిసి ఉండకూడదని శైలజ కు కొన్ని డబ్బులు ఇవ్వమని తీర్మానించారు. కానీ రమేష్ ఆమె కు తిరిగి డబ్బులు ఇవ్వకపోవడంతో ఆమె అతని పై భూపాలపల్లి పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ చేసింది. వెంటనే పోలీసులు అతని పై కేసు నమోదు చేశారు. అంతటితో ఆగకుండా ఇనుగాల రమేష్ గత నాలుగు రోజుల క్రితం కాలువ శైలజ ను మాయమాటలు చెప్పి అంకుసాపూర్ శివారు అడవి లో కి తీసుకొచ్చి అతి కిరాతకంగా చంపాడు. ఆమె గ్రామం లో కనబడకపోవడంతో ఆమె అక్క పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. గత రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో నిందితుడు ఇనుగాల రమేష్ స్వయంగా కాటారం పోలీసులకు లొంగిపోయి హత్య జరిగిన ప్రదేశం,శవం ఆచూకీ తెలిపాడు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి వందపడల ఆసుపత్రి కి తరలించారు. నిందితుడి పై హత్యకేసు నమోదు చేశారు.

## చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది - మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

మన ప్రగతి న్యూస్/ జఫర్గడ్ : చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శనివారం జనగామ జిల్లా జఫర్గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని మీ అందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. 50ఏళ్ళ పూర్వ విద్యార్థులను అందరినీ ఏకం చేసి ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు 1982-83వ సంవత్సములో ఇదే పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్నానని తెలిపారు. చిన్ననాటి స్నేహితులను ఆయనతో కలిసి ఆటలను, చేష్టలను గుర్తు చేసుకున్నారు. కూనూరు గ్రామంతో, పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు, ఈ పాఠశాలలతో వినయం, విధేయత, బంధాలు, అనుబంధాలు నేర్పిన పాఠశాలను ఎన్నటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప మధుర స్మృతులను నెమరు వేసుకోవడం చెప్పలేని అనుభూతి అన్నారు. ఎక్కడ కూడా చేయని విధంగా ఇంత పెద్ద ఎత్తున చక్కటి కార్యక్రమం నిర్వహించిన నా సోదరులు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గంకిడి వెంకటేశ్వర రెడ్డి,, పల్లె జైపాల్ రెడ్డి చిన్ననాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





Printed, published and owned by medaraboina srinivas gangaputra street, narsampet, warangal, telangana-506132, phone 8341423389,mail Id:manapragathinews@gmail.com regdno. TELTEL/2014/56375